# అధర్మ రక్షణ - దాని ఫలితాలు

కొంతమంది తమ తమ మేధాశక్తిని ఉపయోగించి నిందితున్ని నిర్దోషిగా చట్టం ముందు నిరూపించి శిక్ష తప్పిస్తారు. కాని నిందుతుడి యొక్క పాపం అంతా ఆ తప్పించిన మేధావి భుజాలపై చేరి అతగాడి గృహంలో మకాం చేస్తుంది. తన దైన ఫలితాన్ని ఆ గృహానికి అందిస్తుంది. తాత్కాలిక ధన ప్రయోజనాలు మనిషిని చెడు కర్మ రిసీవ్ చేసుకొనేట్లు చేస్తుందనే ఆలోచన లేని వారు ఇలాంటి ప్రకృతి వ్యతిరేక, ధర్మ వ్యతిరేక పనులు చేస్తుంటారు. కాని భగవంతుని అసలైన కోర్టులో వాద ప్రతివాదనలుండవు. కపట నవ్వులు, విషపు నవ్వులు, దొంగ సాక్ష్యాలుండవ్. నరహంతకులు, వైట్ కాలర్ నేరగాళ్ళు, దుర్మార్గులు, పాపులు మన సమాజంలో మసలుతూ ఉండడం మనం చూస్తుంటాము. వీళ్లని రక్షించిన వారికి వీరి పాపాలలో వాటా చేరిపోతుంది.

# అశోకచక్రవర్తి - పశ్చాత్తాపం - నేటి స్థితి

అశోక చక్రవర్తి అంటే ఎవరో చరిత్ర తెలిసిన వారందరికి చక్కగా తెలుసు. తను చేసిన అనేక యుద్దాలలో అతి ముఖ్యమైనది కళింగ యుద్ధం. ఆ యుద్ధంలో రక్తం ఏరులై ప్రవహించడం, తను చేపట్టిన యుద్ధాలలో లక్షలాది సైనికులు విగత జీవులవ్వడం చూచిన అతని హృదయం తీవ్రమైన పశ్చాత్తాపానికి లోనయ్యి, మానసిక వేదనతో రాత్రి పగలు రోధించాడు. కేవలం తన ఒక్కడి రాజ్యకాంక్షకి అంతమంది బలి అవ్వడం ధారుణం అని అతని అంతరాత్మ తిరగబడింది. పర్యవసానం ఆ రోజులలో నూతనంగా ఆవిర్భవించిన బౌద్ధమతాన్ని అర్ధం చేసుకొని స్వీకరించి బౌద్ధ సన్యాసిగా మారిపోయాడు ఆ చక్రవర్తి. అతని మరణ సమయంలో తీవ్రంగా స్పందించి దుః ఖించాడు. అతను సంపాదించిన రాజ్యలక్ష్మి అతను సంపాదించిన సిరులు ఏవి అతనితో పైలోకాలకు వెళ్లలేదు. అతని ఏ లోకానికి పోయినది తెలియదు. ఈ చరిత్ర ఈ నాటి మానవునికి తెలుసు. అయినా తమ తమ అధికారాల కోసం, తమతమ ఆస్తుల పెంపకం కోసం, భయంకరమైన కుట్రలు, మోసాలు, పగటి వేశాలు, మాయమాటలు, విషపు నవ్వులు, అమాయకుల వధ ఇత్యాధి అతి భయంకర దుర్మార్గ పనులను చిరునవ్వుతో చేసే కొంతమందిని మనం నిత్యం చూస్తుంటాము. ఇంతటి అధర్మపు సొమ్ము, అధికారం చివరికి ఎందుకూ పనికిరావు. డబ్బుతో కొట్టించుకొన్న జైజైలు చివరకు మాయం. అయినా ఇలాంటి వారికి ఎలాంటి ప్రశ్చాత్తాపం ఉండదు. ఇది వీరి అజ్ఞానం. కొసమెరుపుగా వీళ్ళు తరచు దైవక్షేత్రాలను దర్శినం చేస్తుంటారు. ఆత్మ శుద్ధిలేని దైవ దర్శనం వృధా.